

సోమశిలలో 70.809 టీఎంసీలు

సోమశిల: జలాశయంలో శనివారానికి 70.809 టీఎంసీలు ఉన్నాయి. ఎగువ నుంచి 5 వేల క్యూసెక్కుల ఇన్‌ఫ్లో వస్తోంది. డెల్టాకు 2,250, ఉత్తరకాలువకు 700, కండలేరుకు 2,100, దక్షిణకాలువకు 400 క్యూసెక్కులు విడుదల చేస్తున్నారు.



బంగారం ధరలు

24 క్యారెట్లు (10 గ్రాములు)	రూ.80,530
22 క్యారెట్ల ఆర్నమెంట్ (గ్రా)	రూ7,300
మూడు శాతం జీఎస్టీతో	రూ.7,519
నవర (8 గ్రాములు)	రూ.60,152

వాతావరణం

గరిష్ఠం/కనిష్ఠం 31.6 /22.9

జిల్లాలో శనివారం గాలిలో తేమ 77 శాతంగా నమోదైంది. ఆదివారం కూడా వాతావరణం పొడిగానే ఉంటుందని ఆ శాఖ అధికారులు తెలిపారు.

న్యూస్‌రీల్

ధరల నియంత్రణకు చర్యలు

- ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేస్తాం

సాక్షి ఎఫెక్ట్..

నెల్లూరు (పొగతోట): నిత్యావసర సరుకుల ధరలను నియంత్రించేందుకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని డీఎస్‌ఓ వెంకటరమణ తెలిపారు. 'ఆకాశమే హద్దుగా..' శీర్షికన నిత్యావసర సరుకుల ధరలు పెరుగుదలపై 'సాక్షి'లో శనివారం ప్రచురితమైన కథనానికి జిల్లా సివిల్ సప్లయీస్ అధికారులు స్పందించారు. ధరల నియంత్రణకు జేసీ అధ్యక్షతన శుక్రవారం సమావేశం నిర్వహించామని, రైసు మిల్లర్లు, ఆయిల్ మర్చంట్స్ అసోసియేషన్ నాయకులతో చర్చించామన్నారు. జిల్లా వ్యాప్తంగా 29 ప్రత్యేక కౌంటర్లను ఏర్పాటు చేసేందుకు చర్యలు చేపట్టామన్నారు. దేశవాళీ కందిపప్పు, బియ్యం, ఉల్లిపాయలు, పామాయిల్ విక్రయించేలా చర్యలు చేపట్టామన్నారు. కందిపప్పు కేజీ రూ.150, స్టీమ్ రైస్ (బీపీటీ రకం) కేజీ రూ.49, రా రైస్ కేజీ రూ.48 చొప్పున విక్రయించేలా చర్యలు తీసుకున్నామన్నారు. ఉల్లిపాయలు కేజీ రూ.35కు, పామాయిల్ లీటర్ రూ.110కు ప్రజలకు విక్రయించేలా చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. ఈ విషయంపై జాయింట్ యాక్షన్ టీమ్‌లను ఏర్పాటు చేస్తామన్నారు.

27న జిల్లా స్థాయి బాలరంగ్ ఉత్సవం

ఇందుకూరుపేట: మండలంలోని పల్లిపాడులో ఉన్న ప్రభుత్వ డైట్ కళాశాలలో ఈ నెల 27న జిల్లా స్థాయి బాలరంగ్ (జానపద నృత్యాలు) ఉత్సవం జరుగుతోందని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పీ రమేష్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. తొమ్మిదో తరగతి నుంచి 12వ తరగతి వరకు విద్యార్థులు ఈ పోటీల్లో పాల్గొనవచ్చునన్నారు. తప్పెట గుళ్లు, కర్రసాము, చెంచుల వేట, థింసా, జాలరి, బంజారా తదితర కళలు ప్రదర్శించవచ్చునని పేర్కొన్నారు. ఒక్కో బృందంలో గరిష్ఠంగా 16 మంది విద్యార్థులు పాల్గొనవచ్చునన్నారు. ప్రతిభ చూపిన వారు ఈ నెల 29న విజయవాడలో జరిగే ఉత్సవాల్లో పాల్గొనాల్సి ఉంటుందన్నారు. వివరాలకు డీ నరసింగరావు (94906 39743), కే విజయచంద్ర (99591 3791)లను సంప్రదించాలని ప్రిన్సిపల్ కోరారు.

అవుట్ డోర్ పేకాట క్లబ్




- టీడీపీ నేతల కనుసన్నల్లో.. మామిడి తోటల్లో..
- నెల్లూరుతోపాటు తిరుపతి, వైఎస్సార్ జిల్లాల నుంచి పేకాటరాయుళ్లు
- రోజుకు రూ.లక్షల్లో చేతులు మారుతున్న వైనం
- పోలీసులకు పక్కా సమాచారం ఉన్నా.. పట్టించుకోని వైనం
- ఉప్పందించి... ఉత్తుత్తి దాడులు

ఆత్మకూరు: టీడీపీ నేతలు బరి తెగించారు. పోలీసులు అంతకంటే దిగజారిపోయారు. ఆ పార్టీ నేతలు సాగిస్తున్న అసాంఘిక కార్యకలాపాలకు పోలీసులు తొత్తులుగా వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఓ వైపు బెల్టు దుకాణాలు, మరో వైపు అక్రమంగా ఇసుక, గ్రావెల్ రవాణా చేస్తూ విచ్చలవిడిగా వ్యవహరిస్తుంటే.. పోలీసులు చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఆరు నెలలుగా ఎక్కడికక్కడ అవినీతి, అక్రమాలు, అసాంఘిక కార్యకలాపాలు జరుగుతున్న విషయం జగద్విదితమే. అయినా.. ఏ ఒక్క టీడీపీ నేతపై కేసు నమోదు చేసిన దాఖలు లేవు. దీంతో బరితెగించిన టీడీపీ నేతలు చేజర్ల మండంలోని నాగలవెలటూరు గ్రామ శివారులోని మామిడి తోటల్లో అవుట్ డోర్ పేకాట క్లబ్ ప్రారంభించారు. ఈ విషయమై పోలీసులకు పక్కా సమాచారం ఉంది. ఈ శిబిరం నిర్వహణకు పోలీసుల సహకారం ఉన్నట్లు స్థానికంగా చర్చ జరుగుతోంది. తిరుపతి, కడప, నెల్లూరు పట్టణాలకు చెందిన పలువురు కార్లు, మోటారు బైక్‌లపై గ్రామానికి చేరుకొని పేకాట ఆడుతున్నారు. స్థానిక టీడీపీ నాయకుడి ఆధ్వర్యంలో ప్రతి శని, ఆదివారాల్లో పేకాట జరుగుతున్నట్లు సమాచారం. లక్షలాది రూపాయలు చేతులు మారుతున్నట్లు తెలుస్తోంది. శనివారం మధ్యాహ్నం అక్కడ పేకాట ఆడుతున్న విషయమై పోలీసులకు గుర్తుతెలియని వ్యక్తులు ఉప్పందించారు. అయితే పోలీసులు దాడులు చేసినా.. అందరూ తప్పించుకున్నారంటే విషయం అర్థమవుతోంది. ఈ విషయమై పోలీసులను సంప్రదించగా తమకు సమాచారం లేదని చెప్పారు. అయితే కొద్ది సేపటికే పోలీసులు ఆ తోటల వద్దకు వెళ్లి లాఠీచార్జికి ప్రయత్నించారని, అందరు పారిపోయారని సమాచారం. కాగా ఆత్మకూరు డీఎస్పీ కె వేణుగోపాల్‌ను సంప్రదించగా తనకు ఈ విషయం ఇప్పుడే తెలిసిందని, గట్టి నిఘా ఏర్పాటు చేసి చర్యలు చేపడతామని పేర్కొన్నారు. అంటే దీన్ని బట్టి పోలీసులే తోటల్లోకి దాడులకు తాము వస్తున్నామని ముందుగానే సమాచారం అందించడంతో పేకాటరాయుళ్ల పరారీ అయినట్లు స్థానికంగా చర్చ జరుగుతోంది.

ఎమ్మెల్యే డమ్మీ.. షాడోనే అన్నీ

నేనే రాజు..నేనే మంత్రి..
చక్రం తిప్పుతున్న షాడో ఎమ్మెల్యే



ఆయన ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికైన ఎమ్మెల్యే కాదు కదా.. సర్పంచ్ కూడా కాదు. అయినా సరే ఎమ్మెల్యే కంటే ఎక్కువ అధికారాలు చెలాయిస్తున్నాడు. నేనే రాజు..నేనే మంత్రి అన్నట్లుగా వ్యవహరిస్తున్న ఆయన ఆమోదం లేకుండా ఎవరూ ఏమీ చేయలేరు. ఇసుక, గ్రావెల్ అక్రమ రవాణా, రేషన్ బియ్యం వ్యాపారం, మద్యం దుకాణాల్లో వాటాలు, అభివృద్ధి పనుల్లో వాటాలు, అధికార వ్యవస్థల్లో పెత్తనం ఇలా ఏదైనా సరే అంతా ఆయన కనుసన్నల్లో జరగాల్సిందే. కందుకూరులో చక్రం తిప్పుతున్న షాడో ఎమ్మెల్యే వ్యవహారం సర్వత్రా చర్చనీయాంశంగా మారింది.

- రేషన్ బియ్యం, మద్యం దుకాణాలు, అభివృద్ధి పనులు, పోస్టింగ్‌ల్లో ఆయనదే పెత్తనం
- ప్రభుత్వ అధికారులు, పార్టీ నాయకులు తాను చెప్పినట్టే వినాలని హుకుం
- ఎమ్మెల్యే పేరు చెప్పి భారీగా అక్రమాలు, అవినీతి
- ఆయన వ్యవహార శైలిపై టీడీపీ నాయకుల్లో తీవ్ర అసంతృప్తి

సాక్షి ప్రతినిధి, నెల్లూరు: కందుకూరు నియోజకవర్గంలో ఎమ్మెల్యే కంటే డమ్మీ ఎమ్మెల్యేదే హవా సాగుతోంది. దశాబ్దాలుగా పార్టీకి వెన్నుదన్నుగా నిలిచిన కేడర్‌ను పక్కకు నెట్టేసి అన్ని వ్యవహారాల్లో తానే చక్రం తిప్పుతున్నాడు. ప్రతి పనిలోనూ, ప్రతి వ్యాపారంలోనూ, ప్రతి వ్యవహారంలోనూ ఆ షాడో ఎమ్మెల్యే చెప్పినంత వాటాలు ఇచ్చుకుంటే ఎవరైనా ఏదైనా చేసుకోవచ్చు. మొన్నటి వరకు ఆయన పొగాకు వ్యాపారి. కందుకూరు ఎమ్మెల్యేకు అత్యంత స్నేహితుడు, నమ్మిన బంటు. గత సార్వత్రిక ఎన్నికల్లో గెలిచిన ఎమ్మెల్యే నియోజకవర్గంలో పెత్తనమంతా ఆయనకే అప్పగించారు. అప్పటి నుంచి షాడో ఎమ్మెల్యేగా చెలామణి అవుతూ ఆయన కనుసన్నల్లోనే నియోజకవర్గాన్ని శాసిస్తున్నాడు. అవినీతి, అక్రమాలకు ఆ షాడో కేరాఫ్‌గా మారాడు. గ్రామ స్థాయి నుంచి డివిజన్ స్థాయి అధికారులు బదిలీలు, నియామకాలు, కాంట్రాక్ట్ పనుల్లో కమీషన్లు, లేఅవుట్లకు ముడుపులు.. చివరికి దివ్యాంగులకు ఇచ్చే సదరం సర్టిఫికెట్లలో కూడా కమీషన్లు ఇవ్వాలని హుకుం జారీ చేయడంతో ప్రజలు నివ్వెరపోతున్నారు.

రేషన్ బియ్యం వ్యాపారంలో పెత్తనం

కందుకూరు నియోజకవర్గంలో రేషన్ డీలర్లను ఎంపిక చేయడం దగ్గర నుంచి బియ్యాన్ని ఎవరికి అమ్మాలి, ఎవరు కొనుగోలు చేయాలనే వ్యవహారాలన్నీ ఆయనే పర్యవేక్షిస్తున్నారు. ప్రతి నెలా రేషన్ డీలర్ల దగ్గర నుంచి బియ్యం కొనుగోలు చేయడంతో పాటు, వాటిని బ్లాక్ మార్కెట్‌కు తరలించేందుకు ప్రత్యేకంగా ఓ బృందం ఆయన కనుసన్నల్లో పని చేస్తోంది. ఏకంగా సివిల్ సప్లయీస్ గోడౌన్ నుంచే నేరుగా బ్లాక్ మార్కెట్‌కు బియ్యం తరలించే స్థాయికి ఎదిగిపోయారు. ఇటీవల ఓ మహిళా బియ్యం వ్యాపారిని పెట్రోల్ పోసి తగలబెడతానంటూ అధికార పార్టీ పట్టణ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు హెచ్చరించాడు. మా అడ్డాలోకి వచ్చి బియ్యం ఎవరు కొనుగోలు చేసినా ఇదే గతి పడుతుందంటూ వార్నింగ్ ఇవ్వడం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. దీని వెనుక ఉండి నడిపించేది షాడో ఎమ్మెల్యే అని ప్రచారం జోరుగా సాగుతోంది. ఇక ఉచిత ఇసుక మాటును పెద్ద దోపిడీనే జరుగుతోంది. ఇక్కడి నుంచి టిప్పర్లు ఏర్పాటు చేసి ఉమ్మడి ప్రకాశం జిల్లాలోని మార్కాపురం, గిద్దలూరు, యర్రగొండపాలెం ప్రాంతాలకు పెద్దఎత్తున ఇసుక రవాణాలో షాడో ఎమ్మెల్యేనే కీలక పాత్ర.

సదరం సర్టిఫికెట్లల్లో కమీషన్

ఆ షాడో ఎమ్మెల్యే అవినీతి సంపాదనకు ఏ స్థాయిలో మార్గాలు అన్వేషిస్తున్నారో ఈ ఘటన ఓ చిన్న ఉదాహరణగా నిలుస్తుంది. సదరు షాడో ఎమ్మెల్యే ఇటీవల ఏరియా హాస్పటల్‌లో దివ్యాంగులకు సదరం సర్టిఫికెట్ జారీ చేసే విభాగానికి వెళ్లారు. ఎవరెవరు దరఖాస్తు చేసుకున్నారు, ఎవరికి ఇస్తున్నారో ఆ జాబితా కావాలని అక్కడి సిబ్బందిపై జులుం ప్రదర్శించాడు. అయితే అక్కడి సిబ్బంది జాబితా ఇచ్చేందుకు నిరాకరించడంతో నేను ఎవరో తెలుసా అంటూ ఊగిపోయాడు. అక్కడి నుంచి వెళ్లి మరుసటి రోజే అసలు ఎమ్మెల్యేతో ఏరియా హాస్పటల్‌లో తనిఖీలు పెట్టించాడు. అవి బాగాలేవు, ఇవి బాగాలేవు అంటూ ఎమ్మెల్యేతో అక్కడి అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేయించాడు. చివరకు సదరం సర్టిఫికెట్లలో తమకు వాటాలు పంపిస్తేనే అంతా సజావుగా ఉంటుందని సందేశమిచ్చారంట.

లేఅవుట్లు, మద్యం వ్యాపారమే టార్గెట్

అక్రమ సంపాదనపై దృష్టి సారించిన షాడో ఎమ్మెల్యే లేఅవుట్లను టార్గెట్ చేశారు. గత ప్రభుత్వంలో రెండు, మూడేళ్ల క్రితం అన్ని అనుమతులు తీసుకుని వేసిన లేఅవుట్లకు ముడుపులు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు. మున్సిపల్ అధికారులను పంపించి లేఅవుట్‌లో హద్దురాళ్లను తొలగించే చర్యలకు పూనుకున్నారు. ముందుగానే మౌఖికంగా లేఅవుట్ల యజమానులను మున్సిపల్ అధికారులు పిలిచి షాడో ఎమ్మెల్యేతో మాట్లాడుకోవాలని చెబుతున్నారు. స్పందించకపోతే నేరుగా మున్సిపల్ సిబ్బందే వచ్చిన రాళ్లు పీకిపారేస్తున్నారు. తమకు అనుమతులు ఉన్నాయి కదా అని ప్రశ్నిస్తే.. అదంతా మాకు తెలియదు.. ఎమ్మెల్యేను కలవండి అంటూ మున్సిపల్ అధికారులు సమాధానం చెబుతున్నారు. దివివారిపాళెం రోడ్డులో సురేష్ అనే రియల్ ఎస్టేట్ వ్యాపారి రెండేళ్ల క్రితం వేసిన లేఅవుట్లో నాలుగు రోజుల క్రితం మున్సిపల్ అధికారులు హద్దురాళ్లు తొలగించారు. ఎమ్మెల్యే మనుషులు ఎకరాకు రూ.10 లక్షలు డిమాండ్ చేశారని, ఆ డబ్బులు ఇవ్వనందుకే తనను ఇబ్బందులు పెడుతున్నారని సురేష్ ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు. పట్టణంలో షాడో ఎమ్మెల్యేకు లొంగిన కొందరు కప్పం కట్టి రాజీ చేసుకున్నారనే ప్రచారం సాగుతోంది.

అధికార పార్టీలో తీవ్ర వ్యతిరేకత

అధికారంలోకి వచ్చి ఆరు నెలలు గడవకముందే పార్టీలో అసమ్మతి రాగం పెద్ద ఎత్తున వినిపిస్తోంది. షాడో ఎమ్మెల్యే ప్రతి వ్యవహారంలో తలనొప్పిగా తయారయ్యాడని, అతని అవినీతితో ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత కనిపిస్తోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొందరు సీనియర్ నాయకులతో ఏకంగా పార్టీ అధిష్టానానికి పెద్ద ఎత్తున ఫిర్యాదులు పంపినట్లు సమాచారం. ఎమ్మెల్యేని కలిసి ఏ సమస్య చెప్పుకున్నా కూడా షాడో అనుమతి లేనిదే ఏ పని జరిగే పరిస్థితి లేదని ఆవేదన వ్యక్తం చెందుతున్నారు. అధిష్టానం వద్ద కందుకూరులో జరుగుతున్న ఈ అవినీతి వ్యవహారంపై తేల్చుకునేందుకు కొందరు సిద్ధమవుతున్నట్లు సమాచారం.

ఏళ్ల తరబడి రేషన్ దోపిడీ

పేరుకే ఎస్‌హెచ్‌జీల నిర్వహణ ● పెత్తనమంతా డీలర్లదే

మామూళ్ల మత్తులో అధికారులు

చౌకదుకాణాల డీలర్లు నిబంధనల్లో ఉన్న లోపాలను సద్వినియోగం చేసుకుంటూ పేదల బియ్యాన్ని పక్కదారి పట్టించి జేబులు నింపుకుంటున్నారు. ఈ విషయం అధికారులకు తెలిసినా మామూళ్ల మత్తులో నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు.

– నెల్లూరు (పొగతోట)

ఏం జరుగుతోందంటే..

➡ చౌకదుకాణాలకు సంబంధించి అక్రమాలకు పాల్పడ్డ డీలర్లపై 6ఏ కేసులు నమోదు చేస్తున్నారు. కేసులు నమోదైన దుకాణాలను స్వయం సహాయక గ్రూపు (ఎస్‌హెచ్‌జీ)లకు అప్పగిస్తున్నారు. నిబంధనల ప్రకారం మూడు నెలలకు మించి దుకాణాలను ఎస్‌హెచ్‌జీల ఆధ్వర్యంలో ఉంచకూడదు. కానీ జిల్లా వ్యాప్తంగా 300కు పైగా దుకాణాలు సంవత్సరాల తరబడి ఎస్‌హెచ్‌జీల పేరుతో డీలర్లు నిర్వహిస్తున్నారు.

➡ చౌక దుకాణం నిర్వహణలో వచ్చిన ఆదాయాన్ని ఎస్‌హెచ్‌జీ గ్రూపు సభ్యులందరికీ పంచాలి. కానీ డీలర్లు అధికారులు కుమ్మక్కై బోగస్ సంఘాలను సృష్టించి షాపులు వారికి అప్పగిస్తున్నారు. వ్యక్తిగత బ్యాంకు అకౌంట్లకు కమీషన్‌ను జమ చేస్తున్నారు.

➡ జిల్లాలో 1,800కు పైగా చౌకదుకాణాలు ఉన్నాయి. ప్రతి నెలా 24 వేల మెట్రిక్ టన్నులకు పైగా బియ్యం రేషన్‌కార్డు దారులకు పంపిణీ చేస్తున్నట్లు లెక్కలు చూపుతున్నారు.

➡ నెల్లూరు నగరానికి సంబంధించి 62వ నంబర్ చౌకదుకాణం ఎస్‌హెచ్‌జీకి కేటాయిస్తూ చర్యలు చేపట్టారు. హరిత అనే మహిళకు దుకాణాన్ని అప్పగించారు. వాస్తవానికి ఆ మహిళ స్వయం సహాయక గ్రూపుల్లో సభ్యురాలిగా కూడా లేదు. ప్రతినెలా బియ్యం పంపిణీ చేయగా వచ్చిన కమీషన్‌ను గ్రూపు బ్యాంకు అకౌంట్‌లో కాకుండా వ్యక్తిగత ఖాతాకు జమ చేస్తున్నారు.

➡ నెల్లూరు అర్బన్‌కు సంబంధించి 40, 51, 03, 06, 09, 11, 15, నెల్లూరు రూరల్‌కు సంబంధించి 04, 07, 49, 50, 66, 70, 94, 109, 29, 58, 88, 44 ఇలా జిల్లా వ్యాప్తంగా 300కు పైగా పలు నంబర్ల చౌక దుకాణాలు ఎస్‌హెచ్‌జీల పేరుతో కొనసాగుతున్నాయి.



➡ వాటిలో పేద ప్రజలకు బియ్యం సక్రమంగా పంపిణీ చేయకుండా డీలర్లే దొడ్డిదారిన బహిరంగ మార్కెట్‌కు తరలిస్తున్నారు. కేజీ బియ్యం రూ.19 నుంచి రూ.23లకు రైస్‌మిల్లర్లకు విక్రయిస్తున్నారు. మిల్లర్లు ఆ బియ్యాన్ని పాలీష్ పట్టి నాణ్యమైన బియ్యంలో కలిపి కేజీ రూ.55 నుంచి రూ.60లకు విక్రయిస్తున్నారు.

➡ ఎస్‌హెచ్‌జీలకు చౌకదుకాణం అప్పగించిన సమయంలో గ్రూపు బ్యాంకు అకౌంట్‌ను లింకు చేయాల్సి ఉంది. డీలర్లు, అధికారులు కుమ్మక్కై బినామీ ఎస్‌హెచ్‌జీలను సృష్టించి డీలర్‌కు అనుకూలంగా ఉండే మహిళ పేరుతో చౌక దుకాణం అప్పగించేలా జాగ్రత్త పడుతున్నారు.

➡ గుట్టు చప్పుడు కాకుండా రాత్రి సమయాల్లో లారీల ద్వారా పేదల బియ్యం రైస్ మిల్లులకు చేరుతున్నాయి. సంగం, నెల్లూరు తదితర ప్రాంతాల్లో రైస్‌మిల్లుల్లో నిర్మించిన పెద్ద గోడౌన్లకు బియ్యం తరలిస్తున్నారు.

➡ ఎస్‌హెచ్‌జీల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న చౌక దుకాణాల విషయంపై పౌరసరఫరాల శాఖ అధికారులను ప్రశ్నిస్తే దుకాణాల కేటాయింపు ఆర్‌డీఓ ఆధ్వర్యంలో జరుగుతుందని, మాకు సంబంధం లేదంటూ దాట వేస్తున్నారు.



కఠిన చర్యలు తీసుకుంటాం

6ఏ కేసులు, ఖాళీగా ఉన్న చౌకదుకాణాల భర్తీ విషయం ఆయా డివిజన్ల పరిధిలో ఆర్‌డీఓలు చేపట్టాల్సి ఉంది. ఖాళీ అయిన దుకాణాలను నోటిఫికేషన్ ఇచ్చి భర్తీ చేస్తారు. బోగస్ ఎస్‌హెచ్‌జీలను ఏర్పాటు చేసి సంవత్సరాల తరబడి చౌకదుకాణాలు నిర్వహించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటాం. అక్రమాలకు పాల్పడుతున్న డీలర్లపై కేసులు నమోదు చేస్తాం.

– వెంకటరమణ, డీఎస్‌ఓ

పారదర్శకంగా ఓటర్ల జాబితా రూపొందించండి

- జిల్లా ప్రత్యేకాధికారి వెంకటేశ్వర్లు

మనుబోలు: ఓటరు జాబితాను పారదర్శకంగా రూపొందించాలని రాష్ట్ర ఎన్నికల కమిషన్ కార్యాలయం నియమించిన జిల్లా ప్రత్యేకాధికారి వెంకటేశ్వర్లు బీఎల్‌ఓలకు సూచించారు. మనుబోలులోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన ఓటరు నమోదు కేంద్రాన్ని శనివారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేసి, నమోదు ప్రక్రియను పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ జాబితాలో చనిపోయిన వారు ఉంటే వెంటనే తొలగించాలన్నారు. ప్రతి శని, ఆదివారాల్లో ప్రత్యేక ఓటర్ల నమోదు క్యాంపెయిన్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఆయన వెంట తహసీల్దార్ సుబ్బయ్య, వీఆర్వో నాగార్జునరెడ్డి, బీఎల్‌ఓలు శ్రావ్య, సుబ్బలక్ష్మి, శేషసాయికుమారెడ్డి తదితరులు ఉన్నారు.

సమష్టి కృషితో జిల్లా అభివృద్ధి

- సోలార్ విద్యుత్‌పై అవగాహన
- మండలానికో మోడల్ విలేజ్ ఎంపిక
- మంత్రి ఆనం రామనారాయణరెడ్డి
- ప్రొటోకాల్‌పై కలెక్టర్ చర్యలు తీసుకోవాలి
- జెడ్పీ చైర్‌పర్సన్ ఆనం అరుణమ్మ



మాట్లాడుతున్న మంత్రి ఆనం, చిత్రంలో చైర్‌పర్సన్ అరుణమ్మ, కలెక్టర్ ఆనంద్

నెల్లూరు (పొగతోట): స్థానిక సంస్థల ప్రతినిధులకు రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందని, ఎంపీటీసీలు, ఎంపీపీలు, జెడ్పీటీసీలు ఆయా మండలాల్లో సమస్యలను సమావేశాల్లో చర్చిస్తే వాటి పరిష్కార దిశగా చర్యలు తీసుకుంటామని, అందరి సమష్టి కృషితో జిల్లాను ప్రగతి పథంలో నిలుపుతామని రాష్ట్ర దేవదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి అన్నారు. శనివారం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో చైర్‌పర్సన్ ఆనం అరుణమ్మ అధ్యక్షతన జరిగిన సర్వసభ్య సమావేశంలో మంత్రి మాట్లాడారు. ఉదయం 10.30 గంటలకు ప్రారంభించాల్సిన సమావేశం మంత్రి ఆలస్యంగా రావడంతో 11.10 గంటలకు ప్రారంభించారు. కొద్దిసేపు రెండు శాఖలపై సమీక్షించి మంత్రి వెళ్లిపోయారు. అనంతరం జెడ్పీ చైర్‌పర్సన్ అరుణమ్మ, కలెక్టర్ ఆనంద్‌తో కలిసి ఇతర శాఖలపై సమీక్షించారు. అంతకు ముందు మంత్రి ఆనం మాట్లాడుతూ సోలార్ విద్యుత్‌పై ప్రజలకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలన్నారు. సోలార్ విద్యుత్ ఏర్పాటు చేసుకునే లబ్ధిదారులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సబ్సిడీ ఇస్తున్నాయని, బ్యాంకుల ద్వారా రుణాలు మంజూరు చేస్తున్నాయని వివరించారు. ఇందుకోసం జిల్లాలోని ప్రతి మండలంలో ఒక విలేజ్‌ని మోడల్‌గా ఎంపిక చేసి ప్రతి కుటుంబం సోలార్ విద్యుత్‌ను వినియోగించుకునేలా చర్యలు చేపట్టాలన్నారు.

ప్రొటోకాల్ పాటించండి: ఆనం అరుణమ్మ

మండల స్థాయిలో ఎంపీడీఓలు ప్రొటోకాల్ పాటించడం లేదని జెడ్పీ చైర్‌పర్సన్ ఆనం అరుణమ్మ మండిపడ్డారు. వివిధ ప్రారంభోత్సవాలకు జెడ్పీ చైర్‌పర్సన్ అయిన నాకే ఆహ్వానం పంపడం లేదన్నారు. మిగిలిన వారి పరిస్థితి ఏమిటని ప్రొటోకాల్‌పై కలెక్టర్ ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. ఉదయగిరి నియోజకవర్గానికి పూర్తి స్థాయిలో నిధులిచ్చామన్నారు. వాటర్ ట్యాంకులను శుభ్రం చేసి మంచినీరు సరఫరా చేసేలా చర్యలు చేపడతామన్నారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చర్యలు చేపట్టాలన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో వైద్యులు అందుబాటులో ఉండాలని తెలిపారు. ఉపాధ్యాయుల మధ్య గొడవలు జరుగుతున్నాయని పత్రికల్లో కథనాలు వచ్చాయన్నారు. ఈ విషయాలపై విచారించి సంబంధిత ఉపాధ్యాయులు, హెచ్ఎంలపై చర్యలు చేపట్టాలన్నారు. అంగన్‌వాడీ భవన నిర్మాణాలకు జెడ్పీ నుంచి నిధులు కేటాయించామన్నారు. నిధులు కేటాయించి నెలల కాలం దాటుతున్నా.. నిర్మాణాలు చేపట్టలేదని, అద్దె భవనాల్లోనే అంగన్‌వాడీ కేంద్రాలు నిర్వహిస్తున్నారన్నారు. రాబోయే వేసవికాలాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రజలు మంచినీటికి ఇబ్బందులు పడకుండా ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు ముందస్తు ప్రణాళికలు తయారు చేయాలని తెలిపారు. ఈ సమావేశంలో జెడ్పీ సీఈఓ విద్యారమ, ఎమ్మెల్సీలు పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి, మేరిగ మురళీ, ఎమ్మెల్యేలు కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, కురుగొండ్ల రామకృష్ణ, కాకర్ల సురేష్, దగుమాటి కృష్ణారెడ్డి, వివిధ శాఖల అధికారులు, ఎంపీపీలు, జెడ్పీటీసీలు పాల్గొన్నారు.

- కలెక్టర్ ఓ.ఆనంద్ మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాలకు సంబంధించి నూతన టెండర్లు ఆహ్వానిస్తామన్నారు. జెడ్పీ సమావేశాలకు పూర్తిస్థాయిలో అధికారులు హాజరయ్యేలా చర్యలు చేపడతామన్నారు. మంచినీటి సమస్యలు రాకుండా చర్యలు తీసుకుంటామని తెలిపారు.
- అనంతసాగరం ఎంపీపీ సంపూర్ణమ్మ మాట్లాడుతూ అందరినీ కలుపుకుని జిల్లాను అభివృద్ధి చేద్దామంటూ మంత్రి అన్నారని, ఆయన ఆధ్వర్యంలో స్పెషల్ గ్రీవెన్స్ నిర్వహించిన పంచాయతీ గెస్ట్‌హౌస్‌కు దివంగత మంత్రి మేకపాటి గౌతమ్‌రెడ్డి పేరును తొలగించడం చూస్తే.. ఇదేనా సమన్వయం అంటూ నిలదీశారు.
- అల్లూరు ఎంపీపీ శశిరేఖ మాట్లాడుతూ మండల సమావేశాలకు అధికారులు పూర్తిస్థాయిలో హాజరుకావడం లేదన్నారు. మండలాభివృద్ధికి నిధులు ఖర్చుచేసేందుకు సహకరించడం లేదన్నారు.
- ఏఎస్‌పేట ఎంపీపీ బోయళ్ల పద్మజ మాట్లాడుతూ శ్రీకొలను, హసనాపురంలో రోడ్డుపైనే మద్యం షాపులు ఏర్పాటు చేశారన్నారు. దీంతో మహిళలు, విద్యార్థినులు అవస్థలు పడుతున్నారన్నారు.
- మర్రిపాడు, వింజమూరు, కొండాపురం, వాకాడు తదితర మండలాల జెడ్పీటీసీలు మాట్లాడుతూ తాగునీరు, ఇరిగేషన్ వైద్యసేవలు, పాఠశాలల్లోని విద్యార్థులకు మౌలిక సదుపాయాలు తదితర సమస్యలను అధికారుల దృష్టికి తీసుకొచ్చారు.

ఆక్రమణలపై చర్యలు చేపట్టాలి

- ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి

మైపాడు రోడ్డు జాఫర్‌సాహెబ్ కెనాల్ ప్రాంతంలో 80 అడుగుల రోడ్డు, కెనాల్ రివిట్‌మెంట్, వాకింగ్ ట్రాక్ పనులు చేపట్టారని, రివిట్‌మెంట్ వర్కు, వాకింగ్ ట్రాక్ పనులు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. పనులు త్వరితగతిన పూర్తి చేసేలా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేసిన ప్రాంతంలో 200 బంకులు ఏర్పాటుకు సన్నాహాలు చేస్తున్నారన్నారు. బంకులు ఏర్పాటు చేస్తే ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం ఏర్పడుతుందన్నారు. ఆక్రమణలకు గురికాకుండా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు.

అమాత్యులకు తీరికెక్కడ?

- అభివృద్ధి సమీక్షలపై మొక్కుబడి హాజరు
- జెడ్పీ సమావేశానికి నారాయణ డుమ్మా

నెల్లూరు (పొగతోట): జిల్లాకు చెందిన మంత్రుల వ్యవహారాలు చూస్తుంటే.. ప్రజల సమస్యల కంటే.. తమ వ్యక్తిగత అవసరాలకే ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలుస్తోంది. జిల్లా అభివృద్ధికి కీలకంగా దోహదపడే డీఆర్సీ, జెడ్పీ సమీక్షలకు మంత్రులు డుమ్మా కొట్టుతున్న తీరు ఇందుకు అద్దం పడుతోంది. శనివారం జిల్లా పరిషత్ సమావేశానికి సంబంధించి ప్రజల సమస్యలపై చర్చించేందుకు అధికార పార్టీ ప్రతినిధులకు సమయం కూడా లేకుండా పోయింది. శనివారం జరిగిన జిల్లా పరిషత్ సమావేశానికి మంత్రి ఆనం రామనారాయణరెడ్డి హాజరైనా రాజకీయ ఉపన్యాసమిచ్చి, రెండు అంశాలపై మొక్కుబడిగా మాట్లాడి వెళ్లిపోయారు. మరో మంత్రి పొంగూరు నారాయణ ఇతర కార్యక్రమాలు ఉన్నాయంటూ సమావేశానికే డుమ్మా కొట్టారు. ఇక శాసన సభ్యులు కూడా పూర్తిస్థాయిలో సమావేశాలకు హాజరు కాలేదు.

విద్యుత్ అంతరాయం

సమావేశం నుంచి మంత్రి ఆనం వెళ్లిన అనంతరం కొద్ది సేపటికే విద్యుత్ అంతరాయం ఏర్పడింది. ఇరిగేషన్ అధికారులు వివరణ ఇస్తున్న సమయంలో విద్యుత్‌కు తీవ్ర అంతరాయం ఏర్పడింది. ఇలా పది పదిహేను సార్లు విద్యుత్ రావడం, పోవడంతో సభ్యులు, అధికారులు అసహనానికి గురయ్యారు.

క్లుప్తంగా

పొట్టకూటికి ఆర్మూర్ వెళ్లి అనంతలోకాలకు

- గుండెపోటుతో వ్యక్తి మృతి
- విరువూరులో విషాదం



తిరుపతయ్య (ఫైల్)

వరికుంటపాడు: పొట్టకూటికి కుటుంబసభ్యులతో కలిసి నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ వెళ్లిన విరువూరు వ్యక్తి గుండెపోటుతో మృతి చెందిన ఘటన శుక్రవారం అర్ధరాత్రి చోటుచేసుకుంది. స్థానికులు, కుటుంబసభ్యుల వివరాల మేరకు.. మండలంలోని విరువూరు గ్రామానికి చెందిన బత్తల తిరుపతయ్య (47) ఎన్నో ఏళ్ల క్రితం ఆర్మూర్ వెళ్లి భవన నిర్మాణ మేస్త్రీగా పనిచేస్తున్నారు. ఈ క్రమంలో గుండెపోటుకు గురై మరణించారు. దీంతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. మృతదేహాన్ని విరువూరు తీసుకొచ్చి అంత్యక్రియలు చేశారు. మృతుడికి భార్య, ముగ్గురు కుమార్తెలున్నారు.

జేసీబీ చోరీ కేసులో ముగ్గురి అరెస్ట్



వివరాలు వెల్లడిస్తున్న శ్రీధర్

కావలి: జేసీబీ చోరీ కేసులో ముగ్గురు నిందితులను పోలీసుల అరెస్ట్ చేశారు. ఈ మేరకు పట్టణంలోని తన కార్యాలయంలో వివరాలను డీఎస్పీ శ్రీధర్ శనివారం వెల్లడించారు. అల్లూరులోని బలిజపాళెనికి చెందిన బండ్ల మోజెస్‌కు జేసీబీని అదే మండలం నార్తుమోపూరులోని ప్రగతినగర్ కాలనీ చెందిన శివయ్య, కావలి రూరల్ మండలం గౌరవరానికి చెందిన శెట్టిపల్లి రఘురామయ్య, దగదర్తి మండలం పెద్దపుత్తేడు పంచాయతీ రామలింగాపురానికి చెందిన షాజహాన్ అక్టోబర్ 29 అర్ధరాత్రి చోరీ చేశారు. అనంతరం గౌరవరంలోని పొలాల్లో దాచి విక్రయించేందుకు రఘురామయ్య యత్నించసాగారు. దీనిపై సమాచారం అందుకున్న కావలి రూరల్ సీఐ పాపారావు, అల్లూరు ఎస్సై కిషోర్‌బాబు నిందితులను అరెస్ట్ చేసి జేసీబీని స్వాధీనం చేసుకున్నారు.

విద్యుత్ బిల్లులను నేడూ చెల్లించొచ్చు

నెల్లూరు(వీఆర్సీసెంటర్): విద్యుత్ బిల్లులను ఆదివారం యథావిధిగా చెల్లించొచ్చని ఎస్పీడీసీఎల్ జిల్లా సర్కిల్ ఎస్ఈ విజయన్ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జిల్లాలోని అన్ని విద్యుత్ బిల్లుల వసూలు కేంద్రాలు యథావిధిగా పనిచేయనున్నాయని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

వ్యక్తిపై కత్తితో దాడి

కావలి: వ్యక్తిపై కత్తితో దాడి చేసిన ఘటన పట్టణంలో శనివారం చోటుచేసుకుంది. కావలి టూ టౌన్ పోలీసుల కథనం మేరకు.. జలదంకి మండలం జమ్మలపాళెం వాసి సురేష్‌కు చెందిన రేగుపండ్లను అడగకుండానే విజయకుమార్ తీసుకున్నారు. తన అనుమతి లేకుండా ఎలా తీసుకుంటారని ప్రశ్నించిన సురేష్‌తో ఘర్షణకు దిగారు. చుట్టుపక్కల ఉన్న వారు గమనించి వారించడంతో విజయకుమార్ వెళ్లిపోయారు. కొద్దిసేపటి తర్వాత సురేష్‌పై వెనుక నుంచి విజయకుమార్ కత్తితో దాడి చేశారు. దాడిలో ఎడమ భుజంపై గాయాలయ్యాయి. స్థానిక ప్రభుత్వ ఏరియా ఆస్పత్రిలో బాధితుడు సురేష్ చికిత్స పొందుతున్నారు. ఈ మేరకు పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

దేవుడి చిత్రపటాలను తగులబెట్టిన వ్యక్తి అరెస్ట్

బిట్రగుంట: బోగోలు మండలం విశ్వనాథరావుపేట పంచాయతీ కొత్తూరు నుంచి తాళ్లూరు వెళ్లే మార్గంలోని 'శ్రీవారి పాదాలు' గుడిలో దేవుడి చిత్రపటాలను తగులబెట్టిన ఘటనలో కొండబిట్రగుంటకు చెందిన నిందితుడు కట్టా ఫకీరయ్యను బిట్రగుంట పోలీసులు శనివారం అరెస్ట్ చేశారు. గుడిలో చిత్రపటాలను కుప్పగా వేసి గుర్తుతెలియని వ్యక్తి బుధవారం తగులబెట్టిన విషయం తెలిసిందే. ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తును ముమ్మరం చేశారు. ఘటన స్థలాన్ని కావలి డీఎస్పీ శ్రీధర్, రూరల్ సీఐ పాపారావు పరిశీలించి విచారణను వేగవంతం చేశారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు బిట్రగుంట ఎస్సై భోజ్యా, సిబ్బంది సాంకేతిక ఆధారాలతో పాటు స్థానికుల నుంచి వివరాలను సేకరించి విభిన్నకోణాల్లో దర్యాప్తు చేపట్టారు. ఘటన జరిగిన గుడికి సమీపంలో గేదెల కాపరుల సమాచారం ఆధారంగా కొండబిట్రగుంటకు చెందిన కట్టా ఫకీరయ్యే దేవుడి పటాలను తగులబెట్టారని గుర్తించి అరెస్ట్ చేశామని పోలీసులు తెలిపారు.

పౌల్ట్రీ అసోసియేషన్ ధరలు

బ్రాయిలర్ (లైవ్) : 97
లేయర్ (లైవ్) : 110
బ్రాయిలర్ చికెన్ : 180
బ్రాయిలర్ స్కిన్‌లెస్ : 200
లేయర్ చికెన్ : 187



నిమ్మ ధరలు (కిలో)

పెద్దవి : రూ.35
సన్నవి : రూ.25
పండ్లు : రూ.15



వేర్వేరు ప్రమాదాల్లో ముగ్గురి దుర్మరణం

జిల్లాలోని వేర్వేరు ప్రాంతాల్లో సంభవించిన రోడ్డు ప్రమాదాల్లో ముగ్గురు మృతి చెందారు. బైక్‌పై వస్తున్న ఒకరు.. రోడ్డు దాటుతున్న మహిళ.. వలస కూలీ దుర్మరణం చెందడం ఆయా కుటుంబాల్లో తీవ్ర విషాదాన్ని నింపింది. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ట్రాక్టర్ బోల్తాపడి కూలీ..



కోవూరు: ట్రాక్టర్ బోల్తాపడటంతో పొట్టకూటి కోసం ఉత్తరప్రదేశ్ నుంచి వచ్చిన కూలీ మృతి చెందిన ఘటన మండల పరిధిలోని కొత్తూరు డొంక వద్ద శనివారం చోటుచేసుకుంది. పోలీసుల కథనం మేరకు.. నాట్లు వేసేందుకు గానూ ఉత్తరప్రదేశ్‌లోని రాయబరేలీకి చెందిన సుసేన్ సర్దార్ (30)తో పాటు పాటు దాదాపు 20 మంది కూలీలు వచ్చారు. ఈ క్రమంలో నాట్లు వేసేందుకు ట్రాక్టర్‌లో పొలం వద్దకు బయల్దేరారు. ఇదే సమయంలో ఆటో రావడంతో ట్రాక్టర్‌ను డ్రైవర్ కాలువలోకి దింపారు. ఆయన పక్కనే కూర్చొని ఉన్న సర్దార్ ట్రాక్టర్ ముందుపడి అక్కడికక్కడే మరణించారు. ప్రమాదంలో వాహనంలో ఉన్న మరో నలుగురు గాయపడ్డారు. ఘటన స్థలాన్ని సీఐ సుధాకర్‌రెడ్డి, ఎస్సై రంగనాథ్‌గౌడ్ పరిశీలించారు. కేసు దర్యాప్తు చేస్తున్నారు.

గుర్తుతెలియని వాహనం ఢీకొని..

నెల్లూరు(క్రైమ్): గుర్తుతెలియని వాహనం ఢీకొనడంతో వాహనచోదకుడు మృతి చెందిన ఘటన బుజబుజనెల్లూరు క్రాస్‌రోడ్డు సమీపంలోని మల్లారెడ్డి ధాబా ఎదుట జాతీయ రహదారిపై శనివారం తెల్లవారుజామున చోటుచేసుకుంది. సౌత్ ట్రాఫిక్ పోలీసుల సమాచారం మేరకు.. శ్రీకాకుళానికి చెందిన సింహాచలం ఉపాధి నిమిత్తం నగరానికి కొన్నేళ్ల క్రితం వచ్చి వైఎస్సార్ కాలనీలో నివాసం ఉంటున్నారు. కూలీ పనులు చేసుకొని జీవనం సాగిస్తున్నారు. ఈయన కుమారుడు రవి (19) సైతం పనులు చేస్తూ తండ్రికి చేదోడువాదోడుగా ఉంటున్నారు. ఈ క్రమంలో స్నేహితుడి పుట్టిన రోజు వేడుకలకు రవి శుక్రవారం వెళ్లారు. అర్ధరాత్రి దాటాక బైక్‌పై ఇంటికి బయల్దేరారు. బుజబుజనెల్లూరు సమీపంలోని పెట్రోల్ బంక్ వద్ద యూటర్న్ తీసుకుంటుండగా, చెన్నై నుంచి వస్తున్న గుర్తుతెలియని వాహనం ఢీకొని వెళ్లిపోయింది.



ఘటనలో రవి అక్కడికక్కడే మృతి చెందాడు. అటుగా వెళ్తున్న వారు గమనించి 112కు ఫోన్ ద్వారా సమాచారం అందించారు. సౌత్ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ వెంకటరెడ్డి తన సిబ్బందితో కలిసి ఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పరిశీలించారు. బైక్ నంబర్ ఆధారంగా బాధిత కుటుంబసభ్యులకు సమాచారం అందించారు. మృతదేహాన్ని జీజీహెచ్ మార్చురీకి తరలించారు. మృతుడి తండ్రి ఫిర్యాదు మేరకు ఇన్‌స్పెక్టర్ కేసు దర్యాప్తు చేస్తున్నారు.

రోడ్డు దాటుతుండగా..

కావలి: లారీ ఢీకొనడంతో రోడ్డు దాటుతున్న మహిళ మృతి చెందిన ఘటన పట్టణంలోని ట్రంక్ రోడ్డులో గల విమాన బిల్డింగ్ వద్ద శనివారం చోటుచేసుకుంది. కావలి వన్ టౌన్ పోలీసుల వివరాల మేరకు.. గుడ్లూరుకు చెందిన గద్దె లక్ష్మమ్మ (43) పట్టణంలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో ఆయాగా పనిచేస్తున్నారు. విధులు ముగించుకొని గ్రామానికి వెళ్లేందుకు రోడ్డు దాటసాగారు. ఈ క్రమంలో లారీ ఢీకొనడంతో మరణించారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.



ఉత్సాహంగా స్పోర్ట్స్ మీట్



నెల్లూరు (టౌన్): విక్రమ సింహపురి యూనివర్సిటీ పరిధిలో ఎక్కువ మంది క్రీడాకారులు జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొనాలని వీసీ విజయభాస్కర్‌రావు పేర్కొన్నారు. నగరంలోని డీకేడబ్ల్యూ డిగ్రీ కళాశాలలో వీఎస్‌యూ ఇంటర్ కాలేజియేట్ గేమ్స్ ఫర్ ఉమెన్ పోటీలను శనివారం ప్రారంభించారు. పోటీల్లో పాల్గొనే జట్లను పరిచయం చేసుకున్న అనంతరం ఆయన మాట్లాడారు. క్రీడల్లో పాల్గొనడం ద్వారా మానసిక, శారీరక ఆరోగ్యం పెరుగుతుందని చెప్పారు. అనంతరం ఇటీవల నిర్వహించిన వర్సిటీ అంతర్ కళాశాలల కబడ్డీ పోటీల్లో విజేతగా నిలిచిన కావలికి చెందిన శ్రీసాయి.. రన్నర్స్‌గా నిలిచిన డీకేడబ్ల్యూ డిగ్రీ కళాశాలల క్రీడాకారులకు కప్పులను అందజేశారు. రిజిస్ట్రార్ సునీత, కళాశాల ప్రిన్సిపల్ గిరి, వర్సిటీ స్పోర్ట్స్ కమిటీ



కబడ్డీ పోటీలో విజేతగా నిలిచిన కావలికి చెందిన సాయి డిగ్రీ కళాశాల జట్టుకు ట్రోఫీ ప్రదానం



ఖోఖో పోటీల్లో తలపడుతున్న క్రీడాకారులు

చైర్మన్ వెంకటరాయులు, కళాశాల పీడీ, ఆర్గనైజింగ్ సెక్రటరీ విజయకళ, వర్సిటీ పరిశీలకులు అమ్మాజీ తదితరులు పాల్గొన్నారు.

హోరాహోరీగా..

వర్సిటీ పరిధిలోని 15 డిగ్రీ కళాశాలలకు చెందిన 300 మంది క్రీడాకారులు హాజరయ్యారు. ఖోఖో, వాలీబాల్, హ్యాండ్‌బాల్, బాస్కెట్‌బాల్, చెస్, యోగా, బాల్ బ్యాడ్మింటన్, టగ్ ఆఫ్ వార్ పోటీలను నిర్వహించారు. ఖోఖో పోటీల్లో కావలికి చెందిన ఎమ్మెస్సార్, శ్రీచైతన్య డిగ్రీ కళాశాలలు.. వాలీబాల్ పోటీల్లో డీఆర్‌డబ్ల్యూ, వీఎస్‌యూ కళాశాలలు.. హ్యాండ్‌బాల్ పోటీల్లో శ్రీసాయి, పీఆర్‌ఆర్‌వీఎస్ డిగ్రీ కళాశాలల జట్లు తలపడ్డాయి. పోటీలు ఆదివారం కొనసాగనున్నాయి.

నిబద్ధతతో విధులు నిర్వర్తించాలి



మాట్లాడుతున్న కృష్ణకాంత్

- ఎస్పీ కృష్ణకాంత్

కందుకూరు: పోలీస్ అధికారులు నిబద్ధతతో విధులు నిర్వర్తించాలని, స్టేషన్‌కు వచ్చే ప్రజలకు సరైన న్యాయం చేయాలని ఎస్పీ కృష్ణకాంత్ సూచించారు. కందుకూరులోని డీఎస్పీ కార్యాలయంతో పాటు పట్టణ, రూరల్ పోలీస్ స్టేషన్లను శనివారం ఆయన తనిఖీ చేశారు. రికార్డులు.. కేసుల పరిష్కారంపై పలు సూచనలు చేశారు. పరిసరాలను క్షుణ్ణంగా పరిశీలించారు. పాత వాహనాలను కోర్టుల అనుమతితో వీలైనంత త్వరగా వేలం వేసేలా చర్యలు చేపట్టాలని సూచించారు. ఎస్సీ, ఎస్టీ, పోక్సో కేసులు, హత్యలు, లైంగిక, వరకట్న వేధింపులకు సంబంధించిన కేసుల పరిష్కారమై పలు సూచనలు చేసిన అనంతరం ఆయన మాట్లాడారు. కేసుల విషయంలో ఎలాంటి నిర్లక్ష్యం ప్రదర్శించొద్దని వీలైనంత త్వరగా దర్యాప్తును పూర్తి చేయాలని తెలిపారు. చోరీ కేసులను ఛేదించాలని, కేసుల్లో సొత్తు రికవరీపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. నేర నియంత్రణకు అవసరమైన చర్యలు చేపట్టడంతో పాటు రౌడీషీటర్లు, పాతనేరస్తులపై నిఘా ఉంచి వారికి కౌన్సెలింగ్ ఇవ్వాలని చెప్పారు. పోలీస్ సిబ్బందికి సమస్యలుంటే తన దృష్టికి తీసుకురావాలని, సాధ్యమైనంత త్వరగా పరిష్కరించేలా చర్యలు చేపడతానని హామీ ఇచ్చారు. ఎస్పీ డీఎస్పీ శ్రీనివాసరావు, డీఎస్పీ బాలసుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

ప్రకృతి సంపదను కొల్లగొడితే ఊరుకోబోం

సైదాపురం: మండలంలోని తెల్లరాయి చుట్టే జిల్లా రాజకీయం సాగుతోందని, ప్రకృతి సంపదను దోచుకోవాలని చూస్తే ఊరుకునేదిలేదని రాష్ట్ర సంగీత అకాడమీ మాజీ చైర్‌పర్సన్ పొట్టేళ్ల శిరీష పేర్కొన్నారు. ఈ మేరకు సైదాపురంలో విలేకరులతో శనివారం ఆమె మాట్లాడారు. గనుల్లో వచ్చే అక్రమ లాభం కోసమే ఎన్నికలకు ముందు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని కొందరు వీడారని విమర్శించారు. ఎన్నికలకు ముందు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, మరికొందరు పార్టీని వీడి టీడీపీలోకి వెళ్లారని ఆరోపించారు. వీరు పార్టీ మారడానికి అప్పటి సీఎం జగన్‌మోహన్ రెడ్డి, మాజీ మంత్రి అనిల్‌కుమార్‌యాదవ్ కారణం కాదని స్పష్టం చేశారు. అక్రమ మైనింగ్ చేసే ఉద్దేశం లేనప్పుడు లీజ్ కాలం ముగిసిన నాలుగు మైన్లను ఎలా కొనుగోలు చేస్తారని ప్రశ్నించారు. ఆ మైన్లను అక్రమించుకొని ఖనిజ సంపదను దోచుకోవడం నిజం కాదానని ప్రశ్నించారు. పద్మావతి మైన్స్‌లో అక్రమాలకు పాల్పడుతుండగా, సైదాపురం మండల ప్రజలు అక్టోబర్



మాట్లాడుతున్న శిరీష

24న అడ్డుకున్నారని తెలిపారు. అప్పటి నుంచి ఓ వాహనం సైదాపురం పోలీస్‌స్టేషన్లోనే ఉందన్నారు. మండలంలోని క్వార్ట్జ్‌ను అక్రమంగా రవాణా చేసేందుకు షరతులతో ఒప్పందాలు కుదుర్చుకుంది నిజం కాదానని ప్రశ్నించారు. ఈ ఆరోపణలపై అధికార పార్టీ పెద్దలు వివరణ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రకృతి సంపదను దోచుకోవాలని చూస్తే వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తరఫున పోరాటాలను ఎదుర్కోవాల్సి వస్తుందని ఆమె హెచ్చరించారు.

రెవెన్యూ అధికారుల అత్యుత్సాహం



వ్యాపార గదిని పరిశీలిస్తున్న రెవెన్యూ, పంచాయతీ అధికారులు



స్థల పత్రాలను చూపుతున్న కృష్ణవేణి

- వైఎస్సార్సీపీ మద్దతుదారులపై కక్షసాధింపు

ఆత్మకూరు / చేజర్ల: కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక రెవెన్యూ అధికారులు అత్యుత్సాహాన్ని ప్రదర్శిస్తున్నారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మద్దతుదారులే లక్ష్యంగా కక్షసాధింపు చర్యలకు పాల్పడుతున్నారు. వివరాలు.. చేజర్ల మండలంలోని తూర్పు కంభంపాడులో వలంటీర్‌గా పనిచేసిన కృష్ణవేణి తన ఉద్యోగానికి రాజీనామా చేసి గత ఎన్నికల సమయంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి మద్దతుగా నిలిచారు. కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక ఆమెపై టీడీపీ నేతలు కక్ష పెంచుకున్నారు. ఆమె ఎప్పుడో నిర్మించుకున్న ఇల్లు.. దుకాణాన్ని రోడ్డును ఆక్రమించి ఏర్పాటు చేశారంటూ రెవెన్యూ, పంచాయతీ అధికారులకు ఫిర్యాదు చేశారు. దీంతో మీ ఇంటి కొలతలు చూసేందుకు ఆర్ఐ, సర్వేయర్లు వస్తున్నారని ఆమెకు పంచాయతీ కార్యదర్శి తెలిపారు. రెవెన్యూ అధికారులు రాగా, వారిని నిలదీశారు. అదే వీధిలో టీడీపీకి చెందిన పలువురి దుకాణాలు, ఇంటి మెట్లు రోడ్డుపై ఉంటే అవి కనిపించడంలేదానని ప్రశ్నించారు. దీంతో అధికారులు వెనుదిరిగారు. కాగా తనతో పంచాయతీ కార్యదర్శి వ్యంగ్యంగా మాట్లాడారని కృష్ణవేణి ఆవేదన వ్యక్తం చేశారు. తాను ఈ స్థలాన్ని స్థానిక టీడీపీ నేతలుగా చెలామణి అవుతున్న వారి ద్వారా ఎంతో కాలం క్రితమే కొనుగోలు చేశానని తెలిపారు.

రెండు నెలల క్రితమూ ఇంతే..

రోడ్డును ఆక్రమించి ఇంటి మెట్లను నిర్మించారంటూ రెండు నెలల క్రితం కొందరు ఫిర్యాదు చేయగా, అప్పట్లో రెవెన్యూ అధికారులు తొలగించారు. ఇదే విషయమై కలెక్టర్‌కు అప్పట్లోనే బాధితురాలు ఫిర్యాదు చేశారు. కాగా ఈ విషయమై ఇన్‌చార్జి తహసీల్దార్ మస్తానయ్యను సంప్రదించగా, ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించి వ్యాపార గదిని నిర్మించారని ఫిర్యాదు అందడంతో పరిశీలించేందుకు రెవెన్యూ సిబ్బంది వెళ్లారన్నారు. ఈ విషయమై మంత్రి అనుచరులు ఫోన్ చేశారని ఆయన తెలపడం విశేషం.

సండే క్లాసిఫైడ్స్ సాక్షి

EDUCATION

■COSTAL COACHING For : JEE, NEET & Diploma. IIT NEET Foundation Course for 8th, 9th & 10th Students. Maths, Physics, Chemistry for Inter Students. Contact: 94404 16668. [NA-5452]

DIRECT FINAL YEAR

■Last Chance: 10th, Inter, Direct Degree (Disc), BA, B.Com, B.Sc, BBA, BCA, BMLT, DMLT, B.Tech, Diploma, MA, M.Com, M.Sc, MBA, MCA. Regular/lateral entry. 9381287629 [T-2400]

REAL ESTATE

■నరుకూరు పరిసర ప్రాంతాలలో ఇండ్లు, ప్లాట్లు, ఇంటి స్థలాలు, పొలములు కొన, అమ్మదలచిన సంప్ర.శ్రీరేణుకాపుట్టాలమ్మరియల్‌ఎస్టేట్ కన్సల్టెన్సీ, అన్నం రామచంద్రయ్య. సెల్ : 94406 13669. [NA-11174]

FLAT FOR SALE

■Ready to occupy 2 BHK and 3 BHK premium Flats, Rs. 3000/- Sq. ft. Rao's Pharmacy College Road, close to National Highway. Call: 94407 30945, 70423 64999. [NA-11173]

■ RTC బస్టాండ్ దగ్గర, అరవిందనగర్, స్ప్రింగ్ నెస్ట్ అపార్ట్‌మెంట్‌లో 1650 చ॥అ॥ల, లాస్ట్ ఒక 3 BHK FLAT అమ్మకానికి కలదు.ఫోన్ : 96770 10777 [V-2722]

■ మాగుంట లేవుట్ పావని టవర్స్ A బ్లాక్ నందు 3BHK, 2190sft, N/F డూప్లెక్స్ హౌస్ అమ్మకమునకు కలదు 9849059224 [C-800040]

■ నెల్లూరు రీట్రీక్ ఎన్‌క్లేవ్ Layout near కరెంటు ఆఫీస్ సెంటర్, వేదయపాలెం నందు FLAT NO: 501, 1100 S.F.T, 2 BHK FLAT కార్ పార్కింగ్, బ్యాంకు లోను FACILITY కలిగిన అపార్ట్‌మెంట్ అమ్మబడును. MOBILE : 9440609163 [C-800049]

HOUSE FOR SALE

■160 అంకణముల స్థలం కాంపౌండ్‌వాల్, చిన్నఇల్లు బోర్ సౌకర్యంతో, యలమవారిదిన్నె, చింతారెడ్డిపాళెం, నెల్లూరునందు అమ్మబడును. సెల్ : 99495 16089, 94402 79771. [N-1256680]

■నెల్లూరు నుండి 8కి.మీ దూరంలో మైపాడు రోడ్డులో 39,90,000/-లకే 2BHK హౌస్ అమ్మబడును. మరియు 15లక్షలకే ఫాం హౌస్ అమ్మబడును. సంప్ర: 83093 04379. [NA-23885]

■ నెల్లూరు, రైల్వే స్టేషన్‌కు దగ్గరలో రంగనాయకుల పేట నందు మూడు ఫ్లోర్స్ ఇల్లు అమ్మకానికి కలదు. రెడీ టు షిఫ్ట్. ఫోన్: 8333897008 [HA-06377]

LAND FOR SALE

■పొలం అమ్మబడును. దుత్తలూరు సెంటర్ MRO ఆఫీస్ పక్కనే 3.94 సెంట్లు, కావలి ఉదయగిరి హైవేకి రెండో బిట్. వివరములకు సంప్రదించండి: 94931 70792, 80083 61704. [NA-6685]

■కాకుపల్లి సెంటర్ నుండి 2 km దూరంలో 25 సెంట్లు భూమి (ఫాంహౌస్ / గోడౌకు అనువైన భూమి) అమ్మబడును. వివరాలకు సంప్రదించండి. సెల్ : 70362 31356. [NA-23883]

■ గూడూరు, మనుబోలు చెర్లోపల్లి దగ్గర 16 ఎకరాల వ్యవసాయ భూమి (సం.3పంటలు) అమ్మకానికి కలదు. సంప్రదించండి సెల్: 9444 444 642. [T-10941]

■ప్రకాశం జిల్లా అద్దంకి టౌన్‌కి 8కి.మీ దగ్గరలో హైదరాబాద్-చెన్నై మరియు బెంగళూరు గ్రీన్ ఫీల్డ్ హైవేకి చేరువలో అద్దంకి-దర్శి హైవేకి ఆనుకొని 100 ఎకరాలు మొత్తంగా గాని, 10ఎకరం, 20ఎకరం, 50ఎకరంగా మరియు ఫామ్ హౌస్‌కి గజం రూ.600కే, 1200/-, 2400/-, 5000/- ప్లాట్లు అమ్మకానికి కలవు. 9177297235, 9886194544, 9111879555, 9553453680 [G-782880]

PLOT FOR SALE

■Just 40K Per Ank. Plots are available in NUDA Approval Layout. You Can build a guest house or a house right now. Contact: 99638 66099. [NA-6684]

■ నిప్పో ఫ్యాక్టరీ మెయిన్ గేట్ ఎదురుగా చంద్రమౌళి నగర్ 2వ వీధిలో21 అంకణముల స్థలములో ఉన్న రేకుల ఇల్లుతో సహా అమ్మకానికి కలదు. ఫోన్ : 96770 10777 [V-2723]

■మహావీర్ రియల్ ఎస్టేట్, గొలగమూడిసెంటర్ దగ్గర ప్లాట్ నెం: 977, 22 1/2 అం॥ల కమర్షియల్ బిట్ అమ్మకమునకు కలదు. వివరాలకు సంప్రదించండి : 80996 66212. [N-1256464]

LEASE / RENT

■గోడౌన్ లీజుకు కలదు: హరనాథపురం NH-5 దగ్గరలో 7200 Sqft 4 డోర్లతో ఏ రకమైన వస్తువులు భద్రపరుచుటకు బాడుగకు కలదు. సెల్ : 98489 20567, 94909 59859. [NA-23859]

TO-LET

■Flat No.104, SR Homes, Double Bed room, Haranadhapuram, Nellore. with Car Parking, Rent : 12,000/-. For More Details Contact: 98488 87235. [NA-3023]

■ 2BHK apt Available Rent 13500 maint. included 1193 sqft Kaveri Estates Bezawada, GopalRdy Circle NLR, Call: 9652139055 [HA-6383]

■B.V.నగర్‌లో Bachelors కు & Ladies or Gentsకు ఇల్లు అద్దెకు ఇవ్వబడును. వివరములకు సంప్రదించండి: 76010 57069. [NA-6706]

■సింహపురి (మెడికవర్) హాస్పిటల్ జంక్షన్‌కు దగ్గరగా గోడౌన్, క్యాటరింగ్, చిన్న పరిశ్రమలకు అనువైన 22అం॥ల షెడ్, కరెంటు, వాటర్ సౌకర్యంతో బాడుగకు కలదు. సంప్ర: 94409 94795 [N-1256684]

■ఇస్కాన్ సిటీ 4వ అడ్డ రోడ్డు నందు ఫస్ట్ ఫ్లోర్ నందు, ఫుల్ కప్‌బోర్డ్స్, 4 ఏసీలు, గీజర్స్‌తో పెద్ద హాలు,బాల్కనీలు గల 3BHK ఇల్లు అద్దెకు కలదు. శాఖాహారులకు. 95739 41341, 99495 16089. [N-1256689]

■నెల్లూరు సుబేదారుపేట, మెయిన్‌రోడ్, మధుర స్వీట్స్ ప్రక్కన గ్రౌండ్ ఫ్లోర్ మరియు 1వ ఫ్లోర్ మొత్తం 2350Sft బ్యాంకులకు, షోరూంలకు మరియు ఆఫీసులకు, పార్కింగ్ సౌకర్యంతో బాడుగకు ఇవ్వబడును. వివరములకు సంప్రదించండి: Land Lord - 85000 94888. [N-1253782]

SERVICES

■బుజ్జీస్ బ్యూటీపార్లర్, Opp. సండేమార్కెట్ పొగతోట, నూతన విధానాలతో స్పెషల్ ట్రీట్‌మెంట్ కలదు. బ్రైడల్ మేకప్, హెయిర్ స్టైల్ మా ప్రత్యేకత. సంప్రదించండి: 2347011. [NA-5459]

GOLD FINANCE

■బ్యాంకులలో వివిధ తాకట్టు సంస్థలలో ఉన్నవి బంగారు వేలం సమయానికి విడిపించి మార్కెట్ ధర ప్రకారం స్పాట్ క్యాష్ ఇవ్వబడును. సెల్: 98851 82772, 62813 46878. [N-1256685]

■బ్యాంకులలో, వివిధ తాకట్టు సంస్థలలో ఉన్న బంగారం వేలం సమయానికి విడిపించి మార్కెట్ ధర ప్రకారం స్పాట్ క్యాష్ ఇవ్వబడును. బెస్ట్‌మనీ గోల్డ్. వివరములకు సంప్రదించండి: 9150011538, 9150061325. [N-1256686]

TOURS & TRAVELS

■అలహాబాద్ (కుంభమేళ) కాశీ, చిత్రకూటం, అయోధ్య, నైమిషారణ్యం, గయ 8.2.25తేదీ 9రో॥ టికెట్ 18000/- రైలు (ACబస్సు + AC రూం) K.వాసు. నెల్లూరు. వివరములకు సంప్రదించండి: 94913 40504. [NA-23886]

WANTED

■Wanted English, Hindi, GK Teachers & Floor Incharges for Primary School at Vedayapalem. Contact: 99638 26419. [NA-6700]

■Requirement - Civil Engineer's (Jr Level & Sr Level) Required For Constructions in Bangalore. Vinayakaiah Builders & Developers (P) Ltd. Venkat Reddy : 8884336699 [C-1259813]

ప్రకటన గోరంత స్పందన కొండంత

■Wanted Requirement Office Assistants, Co-Ordinators, Trainers (MS-Office, C, C++, JAVA, Python, Web Development, SQL, Communication Skills). Qlf: Degree, B.Tech, MCA, M.Sc & MBA. Nellore. Contact: 89858 38512, 81798 98924. [N-1256687]

■నెల్లూరు వనంతోపు సెంటర్‌లోని ప్రముఖ విద్యా సంస్థలో పని చేయుటకు మంచి వాక్చాతుర్యం గల లేడి అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ & PROలు కావలెను. ఆకర్షణీయమైన జీతం. 91334 45514. [NA-11177]

■ ప్రముఖ కంపెనీలో వర్క్ చేయుటకు స్త్రీ పురుషులు కావలెను. Qul:- టెన్త్ to డిగ్రీ, Sal:- 20k-30k మీ అడ్రస్ వాట్సాప్ చేయగలరు. వర్క్ ఫ్రం హోమ్ అవకాశం కలదు. 8121818692 [G-9075]

■RK Grand Guest Inn లో సూపర్‌వైజర్ కమ్ రిసెప్షనిస్ట్, రూం బాయ్స్ అర్జెంట్‌గా కావలెను. వయస్సు : 30 సం॥ లోపు. అపోలో హాస్పిటల్ ఎదురు, నెల్లూరు. 81432 19219. [N-1253665]

■చెన్నైలో ఇంట్లో ఉండి ఇంటిపని / వంటపని చేయుటకు అనుభవం కల్గిన ఆడమనిషి కావలెను. జీతం: 15000/-. వివరములకు సంప్రదించండి: 98403 76075. [NA-23884]

■అనుభవం ఉన్న సేల్స్ గర్ల్స్ (10,000 to 14,000) హెల్పర్స్, డిగ్రీ చదివిన కంప్యూటర్ ఆపరేటర్స్ కావలెను. వివరాలకు సంప్రదించండి. సెల్ : 93926 95940, 93986 44232. [NA-23806]

■రెడీమేడ్ షాపు నందు పని చేయుటకు అనుభవం ఉన్న సేల్స్ గర్ల్స్ (10,000 to 14,000) హెల్పర్స్ కావలెను. వివరాలకు సంప్ర : 97040 23331, 90006 69510. [NA-23807]

■నెల్లూరులోని మా సోఫా కంపెనీ నందు పని పనిచేయుటకుమార్కెటింగ్‌ఎగ్జిక్యూటివ్ కావలెను. శాలరీ 15000 + ఇన్సెంటివ్స్. వయస్సు: 25 నుంచి 40 సం॥ లోగా. సంప్ర: 89394 69894. [NA-794]

■నెల్లూరు హరనాథపురం మెయిన్‌రోడ్‌లో AMR పెట్రోల్ బంకు నందు డే & నైట్ షిఫ్ట్‌లో పని చేయుటకు యువకులు కావలెను. జీతం : 13,000/-. 89852 64143, 94947 97343. [NA-6694]

■కంప్యూటర్ నాలెడ్జ్ ఉన్న లేడీస్ మరియు జెంట్స్ రెడీమేడ్ షాపు నందు పని చేయుటకు కావలెను. వివరాలకు సంప్రదించండి. సెల్ : 93926 95940, 94922 21910. [NA-23850]

■హోటల్ మార్కెటింగ్ మరియు ఇతర వర్క్స్ చేయుటకు ఫీల్డ్ ఎగ్జిక్యూటివ్ కావలెను. బైక్ కలిగి వుండాలి. హిందీ వచ్చుండాలి. శాలరీ 12000 + ఇన్సెంటివ్స్. నెల్లూరు టౌన్‌లోని వారు మాత్రమే సంప్రదించండి : 90909 09365. [NA-797]

■Naga Agency (Hinduja Leyland Finance) నందు పని చేయుటకు లేడీ టెలికాలర్స్ కావలెను. ఆకర్షణీయమైన జీతం.Qlf: 10th to Any Degree. Ph: 95020 24158, 83410 88992. [N-1256561]

■HDFC BANK GROUP నందు (Salary) పని చేయుటకు ఉద్యోగ-ఉపాధి అవకాశములు కొరకు మండలాల వారీగా (M/F) కావలెను. (పార్ట్/ఫుల్ టైం) సంప్ర: 9676864933, 8328673038. [NA-6701]

■శ్రీ మ్యారేజ్ కన్సల్టెన్సీ నందు పని చేయుటకు లేడీ రిసెప్షనిస్ట్ కావలెను. అడ్రస్సు: కొండాయపాళెంగేట్ ఎదురువీధి, నెల్లూరు. వివరాలకు సంప్రదించండి: 88855 67277, 89850 48177. [NA-6699]

■A1 కమ్యూనికేషన్ CC కెమెరా సంస్థలో పని చేయుటకు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్, టెక్నికల్ అసిస్టెంట్లు కావలెను. Qlf : ITI Diploma. వివరాలకు సంప్రదించండి: 79971 45785. [NA-11175]

■రెడిమేడ్స్ షాపు నందు పార్ట్‌టైమ్ 9.30AM to 4PM, 3PM to 9.30PM పని చేయుటకు సేల్స్ గర్ల్స్, సేల్స్‌మెన్స్, హెల్పర్స్ కావలెను. సంప్రదించండి: 94454 54786, 94922 21910. [NA-23887]

■నెల్లూరు మినీ బైపాస్ రోడ్డు TDP ఆఫీసు ఎదురుగా HPCL పెట్రోల్ బంకు నందు పని చేయుటకు పంపు బాయ్స్ కావలెను. ఆకర్షణీయమైన జీతం. 89199 23469, 83418 28889. [NA-23805]

■ఆత్మకూరులో మా ఇంటి వద్దనే ఉంటూ పని చేయడానికి వంట మనిషి కావలెను. మంచి జీతంతో పాటు భోజనం & వసతి సౌకర్యం ఇవ్వబడును. 9618152478, 7997593876. [NA-6707]

■ప్రముఖ పెస్ట్ కంట్రోల్ కంపెనీలో పని చేయుటకు పెస్ట్‌టెక్నీషియన్స్ కావలెను. శాలరీ: 9500 to 15000 + అలవెన్స్. వివరాలకు సంప్ర : 72087 70077, 80748 77939. [NA-717]

■ ప్రభుత్వ పాఠశాలల్లో Outsourcing పద్ధతిలో పనిచేయుటకు ఒకేషనల్ టీచర్లు, కంప్యూటర్ ఆపరేటర్ కావలెను. అన్ని రకాల కాంట్రాక్ట్ ఉద్యోగాలకు సంప్ర: 9949942245, 9848771117. [T-2402]

■ చెన్నైలోని ప్రముఖ మాన్యుఫ్యాక్చరింగ్ కంపెనీలో CNC, VMC మెషిన్ ఆపరేటర్స్, హెల్పర్స్ ఉద్యోగ అవకాశాలు. Q: 10 + 2, ITI, Diploma, B.Tech. ✆ 89392 33899 [B-782079]

■ ప్రముఖకంపెనీకి(M/F) పార్ట్/ఫుల్ టైం మార్కెటింగ్ స్టాఫ్ కావలెను. హౌస్ వైఫ్స్, LIC ఏజెంట్స్, సీనియర్ మేనేజర్స్, టీమ్ లీడర్స్, ఎగ్జిక్యూటివ్స్ కావలెను ఫ్రెషర్స్ కూడా సంప్ర॥ 8977624599 [G-294]

■ మీ ఇంటి వద్దనే ఉంటూ మీ మొబైల్ ద్వారా ప్రతి రోజు 50 మెసేజ్‌లు పంపుతూ వారానికి 3,500 సంపాదించుకోండి. వివరాలకు వాట్సాప్‌లో Hi అని మెసేజ్‌చేసి కాల్ చేయండి. 82478 08801. [M-1185432]

■ త్రినేత్ర హోంకేర్‌లో వృద్ధులను, చంటి పిల్లలను, చూసుటకు వర్కర్స్/నర్సులు కావాలి. ఫ్రీ వసతి, ఫుడ్ జీ : 18K. Ph: 8520980099, 8520874499 [SCA24000673]

■ కన్సల్టెన్సీ కాదు. VIP ఇంట్లో పెద్దవాళ్ళని చూసుకోవడానికి స్త్రీలు/పురుషులు, ఆయా, నర్సులు, వంటవారు,RMP&డాక్టర్స్ కావలెను. జీ:15- 40 వేలు. ఫ్రీ రూం+ భోజనం. HYD. 9182260297 [HA-99097]

■ షిరిడి సాయి వృద్ధుల ఆశ్రమము హైదరాబాద్‌లో లేడీ సూపర్ వైజర్స్, నర్సులు, కాంపౌండర్స్, ఆయాలు, భార్యాభర్తలు కావలెను. 9391036931, 9246585901 [HA-14774]

■ప్రముఖ ఫామ్ ల్యాండ్ కంపెనీలో జిల్లా వారీగా మార్కెటింగ్ చేయుటకు MALE / FEMALE ఎగ్జిక్యూటివ్స్ కావలెను. చిట్ ఫండ్ & ఇన్సూరెన్స్ & రిటైర్డ్ ఉద్యోగులకు ప్రాధాన్యత కలదు. సంప్ర: 91600 92599. [N-1256688]

■నెల్లూరు జిల్లా, T.P గూడూరు మండలం, అనంతపురం గ్రామం, వాటర్ బేస్ కంపెనీ నందు గ్రూప్ 7 ప్రొఫెషనల్ డిటెక్టివ్ & సెక్యూరిటీ సర్వీసెస్ నందు పని చేయుటకు సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. సంప్రదించండి: 8919805491, 9908515099, 9502006229, 7093419321. [N-1237234]

■ డిసెంబర్ రెండవ వారంలో అమెరికా వెళ్ళుతున్న మాకు ఇంటి పనులు చేయుటకు 40-50 సం॥ వయస్సు గల ఆడ మనిషి కావలెను. USA విజిటింగ్ వీసా కలిగిన వారు మాత్రమే సంప్రదించగలరు. ఫోన్: 8121742155 [HA-99095]

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

ప్రతి రోజు క్లాసిఫైడ్స్ సాయంత్రం 3 గంటల వరకు మాత్రమే తీసుకొనబడును. ఆ పైన పంపిన ప్రకటనలు ప్రచురించబడవు.